విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 15 నవంబరు, 2025 4 పేజీలు

సామాజిక న్యాయంకోసం జరిగే ఆందోళన జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం జనగణన లో కులగణన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18 జరిగే ఆందోళనను జయప్రదం చేయండి. దేశంలో సామాజిక న్యాయం కోసం సమానత్వ సాధన కోసం ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళన చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిన సంగతి మన జిల్లాలో అందరికీ తెలిసిందే. ఆ మేరకు నెల్లూరు జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ వద్ద 18వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాకార్యక్రమంలో సకాలంలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా సిపిఐ జిల్లాలోని జిల్లా సమితి సభ్యులును, సానుభూతిపరులు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీల సంఘాల నాయకులను కొదుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ఒక ప్రకటనలో కోరారు.

జిల్లాలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఢిల్లీ లో జరిగిన దాడుల నేపథ్యంలో, జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టిన పోలీసులు. యస్పి ఆదేశాలు మేరకు పోలీస్ అధికారుల మరియు సిబ్బంది తో కలిసి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు జరుపుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో తెలియని వ్యక్తులిచ్చే సామాన్లు, బ్యాగులు,కవర్లు స్వీకరించాలన్నారు. ఎటువంటి అనుమానం ఉన్నా కూడా ఆందోళన చెందకుండా, వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా ఇలాంటి అవాంఛనీయ ఘటనలను నిరోధించవచ్చు. ప్రజలలో అప్రమత్తత అవగాహన ఎంత ఎక్కువగా ఉంటే, భద్రతా వాతావరణం అంత బలపడుతుంది. పోలీసులకు సహకారం అందించాలని ప్రజలను కోరుతున్నాము. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనపడితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్112 కు లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారంఇవ్వాలనిప్రజలను కోరారు.

విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు చేరువైతే మంచి భవిష్యత్తు:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు చేరువైతే ఉన్నత విద్యతో పాటు పోటీ పరీక్షలలో నెగ్గి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం నెల్లూరు లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిలతో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగాజెసి మాట్లాడుతూ సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినాపుస్తకాలు,గ్రంథాలయాల ఆవశ్యకత నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు చేరువైతే ఉన్నత విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షలలో నెగ్గి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ వారం రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కవి సమ్మేళనం, సాహితీ చర్చలు, వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లుగా వివరిస్తూ, జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మాణం పూర్తి చేయుటకు తమ వంతు సహకారం అందించవలసినదిగా అధికారులను కోరారు. బాలికల శాస్త్రీయనృత్యంతో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాల మొదటిరోజు ఆహుతుల సన్మానంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ డి. రామకృష్ణ, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిబంధనల మేరకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు

విశాలాంధ్ర-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులకు సూచించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం నెల్లూరుజిల్లాకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు శుక్రవారం గుడ్లూరు, కందుకూరు మండలాల్లో పర్యటించారు. గుడ్లూరు లో జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు. కందుకూరు మండలంలో మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్, కందుకూరులోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూళ్లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. విద్యార్థులకు అందిస్తున్న కోడిగుడ్లను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. మంచి మెనూను రూపొందించి, అన్ని పోషక విలువలు లభించేలా విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం అమలుపట్ల పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. చౌక దుకాణాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం చక్కెరను సకాలంలో అందించాలన్నారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, సమన్వయ అధికారి సైమన్ బాబు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అడ్డదిడ్డంగా లారీల నిలిపివేత ప్రజలకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఎదురుగా జాతీయ రహదారిపై నడిరోడ్డుపై లారీలు ఆగి ఉండడం, రోడ్డుపైనే దుకాణాల యజమానులు బోర్డులు ఏర్పాటు చేసి ఉండడం తో స్థానిక నివాసం ఉంటున్న ప్రజలు ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం కొనసాగించే పరిస్థితి ఉంది. ఈ మార్గం వాహన రాకపోకలకు ఒకే దారి ఉండడం వల్ల స్థానిక వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ మార్గంపై ఉన్న బోర్డులను తొలగించి, భారీ వాహనాలను ఆపనీయకుండా తగిన చర్యలు తీసుకొని గ్రామస్తులకు రక్షణ కల్పించాల్సిందిగా వేడుకుంటున్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం ఒట్టూరు మోడల్ కాలేజీలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై మెరైన్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బాలల దినోత్సవం నిర్వహించారు. అనంతరం డ్రగ్స్ ఎలా ప్రాణాలను ముప్పుకు గురి చేస్తాయో, చదువు, కుటుంబం, భవిష్యత్తుపై ఎలా ప్రభావం చూపుతాయో ఉదాహరణలతో వివరించారు. డ్రగ్స్ మొదట అలవాటుగా మొదలై, తర్వాత పూర్తిస్థాయి వ్యసనంగా మారి మనిషి జీవితం పూర్తిగా నాశనం చేస్తుందని విద్యార్థులకు స్పష్టం చేశారు. సోషల్ మీడియా, స్నేహితుల ఒత్తిడి, సరదాగా మొదలయ్యే ప్రయోగాలు యువతను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు, డ్రగ్స్ సరఫరాదారులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. చట్టపరమైన చర్యలు, జైలుశిక్షలు, భవిష్యత్తుపై వచ్చే సమస్యల వివరాలు కూడా విద్యార్థులకు వివరించారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, చదువుపై దృష్టి పెట్టడం, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి పనులు చేయడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలోమెరైన్ ఇంచార్జి సీఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్సై లు కిషోర్ బాబు, జానకిరామ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు..

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, దగదర్తి మండల ముఖ్య నాయకుడు పమిడి రవికుమార్ చౌదరి ఇటీవల ప్రమాదం బారిన పడి హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నెల్లూరు లోని వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

బీజేపీ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - దగదర్తి : ఎన్డీఏ కూటమి బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా కావలి పట్టణంలోని శివాజీ సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాకు కమల, జిల్లా టెలికం అడ్వజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి మాల్యాద్రి,కావలి రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాతపాటి రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర,జలదంకి ఎంపిటిసి కుట్టుబోయిన మాధవరావు, పట్టణ ఉపాధ్యక్షుడు కోడూరు మురళీకృష్ణ, సుందర్ శెట్టి సుజి, ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, కార్యదర్శి బలగాని రవి కుమార్, వల్లపు తిరుపతయ్య, బట్లపాటి రమేష్, కొండాపురం మాజీ అధ్యక్షులు మల్లికార్జున, రాము యాదవ్, పల్లపోతు సాయి కృష్ణ, కంచర్ల సాయి తేజ, మెదరమెట్ల మనిదీప్, దేవండ్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ జి. కామాక్షి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 న బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారంటే భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనమందరం బాలల దినోత్సవాన్ని జరుపుకుం టాము. ఈయన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు. నెహ్రూ జీవితాంతం పిల్లలను వారి కులం, మతం, సంస్కృతం లేదా ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా అభిమానించారు మరియు ప్రేమించారు. అందుకే పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచే వారు. అని చెబుతూ ఈ సమాజంలో ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా ఎదగాలని అంతే కాకుండా నేటి బాలలే రేపటి పౌరులుగా అంటూ విద్యార్థులకు ఉపదేశించారు. ఆటలలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులతో పాటుగా మొత్తం పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : బాలల ఆరోగ్యం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పునాది. ఈ సందేశాన్ని మరింత బలపరచడానికి మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక పార్కులో ప్రత్యేక చిల్డ్రెన్స్ హెల్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. చిన్నారుల్లో హెల్త్ అవగాహన పెంచడం, తల్లిదండ్రులకు సరైన ఆరోగ్య సూచనలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.పిల్లలలో సాధారణంగా కనిపించే జ్వరం, అలర్జీలు, శ్వాస సమస్యలు, పోషకాహార లోపం, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత వంటి అంశాలపై మెడికవర్ పిల్లల వైద్య నిపుణులు వివరంగా అవగాహన కల్పించారు. పిల్లల కోసం ఫన్ గేమ్స్, ఫిజికల్ ఫిట్‌నెస్ యాక్టివిటీలు, చిన్నహెల్త్ చెక్‌లునిర్వహించడంతో చిన్నారుల్లో ఆనందం నిండింది.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు సీనియర్ పీడియాట్రిషన్ డాక్టర్ ఉదయ కీర్తి, డాక్టర్ జి. వెంకట సురేష్ లుమాట్లాడుతూ,"చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం, సరైన పోషకాహారం సమయానికి వ్యాక్సినేషన్ ఇవ్వడం వారి భవిష్యత్తు ఆరోగ్యానికి కీలకం. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తల్లిదండ్రుల్లో సరైన హెల్త్ ప్రాక్టీసులపై అవగాహన పెంచుతాయి" అని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండటం అంటే కుటుంబం ఆరోగ్యంగా ఉండటమే. కమ్యూనిటీతో కలిసి ఇలాంటి హెల్త్ ప్రోగ్రామ్‌లు చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు.బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలోఅనేకకుటుంబాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజుకున్న రాజకీయ రగడ

తెలుగు తమ్ముళ్ల అవినీతిని ఎండగట్టిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కందుకూరు : ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయవద్దని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన కార్యక్రమంలో ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ లేవనెత్తిన అవినీతి అంశాలను పక్కనపెట్టి వ్యక్తిత్వ విషయాలు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడటం సరైనది కాదని వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక పామూరు రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హితవు పలికారు. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు మట్టి ఇసుక దందా రేషన్ మాఫియా కల్తీ మద్యం పేకాట శిబిరాల నిర్వహణలాంటి అంశాలపై మాట్లాడితే సరైన సమాధానం చెప్పలేక తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చి పిచ్చి ప్రేలాపన పేలుతున్నారని అన్నారు.మీ మానస పత్రిక లో వచ్చిన కథనాల్లో దేన్నైనా ఖండించారా లేక అప్పుడు ఏమన్నా గుడ్డి గాడిద పల్లుతోముతున్నారా అని జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వాళ్ళు చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టారు. అవినీతి జరగలేదని మీరు చెప్పుకోవటం కాదు ప్రజలు ప్రతిదీ గమనించగలరు అని అన్నారు. ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యేగా కనిగిరిలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని పరిశీలించడానికి మీలో ఎవరు వస్తారో తేల్చుకోండి అంటూ బహిరంగ సవాల్ విసిరారు. టీటీడీ బోర్డు మెంబర్ గా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ హిందూ ధర్మాన్ని పాటించే దళిత కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయాలు నిర్మించారు, దాదాపు 50 వేలకు పైగా ప్రజలను ఉచితంగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని దర్శింపచేశారు ఇది ఆయన రికార్డు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ బుర్రాను విమర్శించే స్థాయి మీది కాదు పట్టణంలో గంజాయి స్మగ్లింగు, వ్యభిచార గృహాల నిర్వహణ తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగంగా చేస్తున్నారని పోలీసులకు పట్టుబడి మాఫీ చేసుకోవటానికి ప్రయత్నించి అమాయకులను బలి చేసిన చరిత్ర మీ తెలుగుదేశం పార్టీ వారిదే అని అన్నారు. అన్ని అనుమతులతో టెండర్ ద్వారా దక్కించుకున్న బిఎస్ఎన్ఎల్ రూములను ఎటువంటి సంబంధం లేని మున్సిపాలిటీ వారిని రెచ్చగొట్టి సీజ్ చేయించారు. పొట్టకూటి కోసం అక్కడ వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తులను బజారున పడేయించింది మీ తెలుగుదేశం పార్టీ అండదండలతోనే. అక్రమంగా వ్యాపారస్తులు దగ్గర డబ్బులు వసూలు చేశారని మాట్లాడే మీరు నిరూపించగలరని సవాల్ విసిరారు. మీకు ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉన్నా ఈ విషయాన్ని మాట్లాడరు బుర్రా మధుసూదన్ యాదవ్ పుట్టుక మూలాలు ఈ నియోజకవర్గంలోనే ముడిపడి ఉన్నాయన్న సంగతి గుర్తుఎరిగి మాట్లాడితే మంచిది. గతంలో ఇన్చార్జిగా ఈ నియోజకవర్గంలో పనిచేసిన అనుభవం ఉన్నది ఈ విషయాలు మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు జనిగర్ల నాగరాజు అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర నీది.గత ఎన్నికల్లో మా పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి దగ్గర నీ బంధువుల రెకమండేషన్ తో డబ్బులు తెచ్చుకున్న సంగతి మరిచిపోయావా. గుడ్లూరు మండలంలో జెనిగర్ నాగరాజు తన తోటి కాంట్రాక్టర్లను మోసగించి బిల్లులన్నీ చేసుకుంటే గుడ్లూరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన సంగతి మరిచిపోయావా అని అన్నారు. అర్హత లేని వారి దగ్గర డబ్బులు తీసుకుని ఒక రైతు పొలాన్ని మరొక రైతుకు ఎక్కించి మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ లో నీ అవినీతి బయటపడ్డ సంగతి తెలియదు అనుకుంటున్నావా. తెట్టు ఎస్.టి మహిళ దగ్గర అంగనవాడి పోస్ట్ ఇప్పిస్తానని లక్ష రూపాయలు వసూలు చేసిన నీవా బుర్రా.మధుసూదన యాదవుని విమర్శించేది నీ స్థాయి తెలుసుకొని ప్రవర్తిస్తే బాగుంటుందని అన్నారు. గుడ్లూరు మండల ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హద్దులు గీసుకుని రేషన్ దందాలను నిర్వహిస్తుందని ఈ హద్దులు దాటిన వారిపై పెట్రోల్ పోసి తగలపెడతామని బహిరంగంగా మాట్లాడు తున్నారని అన్నారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అయితే ఒక అడుగు ముందుకు వేసి ఒక మహిళ ను కూడా చూడకుండా ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసి బెదిరించిన సంగతి ఆడియో రూపంలో వైరల్ అయిందని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవణాలో కందుకూరు నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని ఎప్పటికైనా మీ అవినీతి చర్యలు కప్పి పుచ్చుకునేందుకు ఎదుటి వారిపై నిందారోపణ చేయొద్దని అన్నారు.

ప్రజలకు విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పేద ప్రజల కంటిచూపు మెరుగుపరిచే విధంగా ఉన్నత ఆశయంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు అందిస్తుంది. ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో అత్యంత కచితత్వంతో పరీక్షలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ వారి చూపును మెరుగుపరుస్తోంది. నవంబర్ 3న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి వరికుంటపాడు మండలం రామాపురం లో విపిఆర్ నేత్ర ను అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుంచి 12వ తేదీ వరకు(ఆదివారం మినహా) ఇప్పటి వరకు వరికుంటపాడు మండలంలోని 8 పంచాయతీల్లో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పంచాయతీల్లో దాదాపు 1599 మంది తమ చూపును పరీక్షించుకున్నారు. వారిలో

1000 మందికి అనగా 63 శాతం మందికి అద్దాలు అందించారు. నిర్విఘ్నంగా సేవలు:విపిఆర్ నేత్ర సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక నాయకుల నుంచి, అలాగే ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుండటతో సిబ్బంది అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నారు.వరికుంటపాడు మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా ఎనిమిది పంచాయతీల్లో సేవలు అందించింది. మిగతా 16 పంచాయతీల్లో సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది.నిర్విఘ్నంగాకొనసాగుతున్న ఈ సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ చూపును మెరుగుపరిచే విపిఆర్ నేత్రను సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)
రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం,నెల్లూరు జిల్లా, ఏపి-524002,
ఇ-మెయిల్ ఐడి: cs@sharatindustries.com, వెబ్‌సైట్ :www.sharatindustries.com, మొబైల్ నం: 88976 28787

30 సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 (సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్)యొక్క రెగ్యులేషన్ 33కి లోబడి సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్ల యొక్క పరిమిత సమీక్ష నివేదికతో పాటు ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను 13 నవంబరు, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించడమైనది.

చట్టబద్ధ ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ **https://sharatindustries.com//wp-content/uploads/2025/11/Q2.pdf** మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **(www.bseindia.com)**లో అందుబాటులో ఉన్నవి.

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 47కు లోబడి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను ఈ కింద ఇవ్వబడిన **క్యూఆర్** కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పొందవచ్చునని మేము మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 13 నవంబరు, 2025

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/-
ఎన్.గణేశన్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ అధికారి
మెంబర్‌షిప్ నం.: 8407

నేటి బాలల చేతుల్లోనే రేపటి భవిష్యత్తు: సీడీపీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: నేటి బాలల చేతుల్లోనే రేపటి భవిష్యత్తు అని, బాలల చదువుతోనే ఆ బంగారు భవిష్యత్తు సాధ్యం అని సీడీపీఓ ఉషారాణి అన్నారు. శుక్రవారం కందుకూరు ప్రాజెక్టు పరిధిలో ని వలేటివారిపాలెంమండలం టు సెక్టార్ లో అత్తింటి వారి పాలెం టు అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ సునీత అధ్యక్షతన బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ కే ఉషారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉషారాణి మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన ఎక్కడికి వెళ్లినా పిల్లలను సమీకరించుకొని వారితో ముచ్చట్టించేవారని అన్నారు. నెహ్రూ మంచి విద్యావేత్తగా, ఆర్థిక వేత్తగా, ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించారని అన్నారు. భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1964లో నెహ్రూ మరణించిన అనంతరం ఆయన పుట్టినరోజైన నవంబర్ 14న బాలల దినోత్సవంగా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విద్య ఆరోగ్యం మరియు సంక్షేమంపై అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశంఅని అన్నారు. చిన్నారులను నెహ్రూ వేషధారణలో వచ్చి అలరించిన పిల్లలకు బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉషారాణి, సూపర్వైజర్లు సునీత, ప్రభావతి అంగన్వాడి వర్కర్లు భారతి రాధ రమా అంగన్వాడి హెల్పర్ లక్ష్మి గ్రామస్తులు చిన్నారులు పాల్గొనడం జరిగినది

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -నెల్లూరు: జలదంకి గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. అలాగే చాచా నెహ్రూ జయంతి సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలవ దాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లోక్ అదాలత్ మెంబర్ ఎం. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరగగా,ఎలిమెంటరీ స్కూల్ హెచ్ ఎం . ఇమానియాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర -వరికుంటపాడు: వింజమూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలలదినోత్సవం ప్రధానోపాధ్యాయులు ఎన్. రామమోహనరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. పాఠశాల ఎస్ ఎమ్ సి వైస్ చైర్మన్ నిర్మల ముఖ్య అతిథిగా హాజరైనారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు శాలువాతో సత్కరించడం జరిగింది ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు గుడిమెట్ల రసూల్, కృష్ణయ్య, దొనపాటి రవి హాజరైనారు. కరెంటు ఎలక్ట్రీషన్ గుడిమెట్ల రసూల్ గారు రెండు 1500 ల వాట్స్ బల్బులు పాఠశాలకు అందించడం జరిగింది.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాపూరు ఎంపీపీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కేసి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహ ర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ అధికారి ఏ అంజయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నెహ్రూ అడుగుజాడల్లో ప్రతి విద్యార్థి నడుచుకోవాలని తెలియజేసారు. అనంతరం వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అనగా వారం రోజులపాటు వారోత్సవాలు జరుగు తాయని కావున ప్రతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై ముందుస్తు చర్యలు చేపట్టండి.: ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్యం మెరుగుకు ముందుస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వై. శంకరరావు అన్నారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలంలోని మండలప్రిషత్ కార్యాలయం లోని సమావేశమందిరం లో పంచాయతీ కార్యదర్శులకు, మరియు ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లతో ఎంపిడిఓ సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ముందుస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. శానిటేజన్, క్లోరినేషన్, పాగింగ్ చేయించి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వై. శంకరరావు మాట్లాడుతూ పారిశుధ్యం పై ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. వర్షాల కారణంగా తాగునీటి కొళాయిలు వద్ద, ప్రజలు నివసించే గృహాలు మధ్యలో వర్షపు నీరు నిలవకుండా కూడా చూడాలని అన్నారు. వర్షాకాలం కావడంతో వచ్చిన కొత్త నీరులు మలేరియా, డెంగ్యూ కారకముల దోమలు ఉంటాయని ఆ నీటిని ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు ఈ విషయాన్ని కార్యదర్శులు, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లు తెలియజేయాలని అన్నారు. ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లు తప్పకుండా సచివాలయం లకు నిర్ణీత సమయంలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ రావు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం లు, ఎంఎల్ హెచ్పీలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ను మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావుశుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయండి: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలని ఎంపిడిఓ వై. శంకరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పోలినేనిపాలెం సచివాలయంను ఎంపిడిఓ వై. శంకరరావు ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్లను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది మొత్తం హాజరు కావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ రావు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- కందుకూరు : జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనగా ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత ,కంపెనీ చట్టబద్ధత,మొక్కలు ఎంపిక విధానం, ఎరువుల యాజమాన్యం, దిగుబడి వివరములను కంపెనీ ఎం.డి హరీష్ ,రైతులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాణ్యమైన మొక్కలను రైతులకు సాగు కొరకు అందజేస్తారు. జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుకు నాలుగు సంవత్సరాల పాటు రాతి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన అధికారి బి. జ్యోతి నిర్వహించగా రైతులు, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

న్యూమోనియా వ్యాధి నియంత్రణ పై అవగాహన

విశాలాంధ్ర -పొదలకూరు: సాంఘిక అవగాహన ద్వారా న్యూమోనియా వ్యాధిని విజయవంతంగా నియంత్రించుట పై పొదల కూరు-1 విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలోని కె ఆర్ ఆర్ కాలనీ అంగ న్వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు సంవత్సరముల లోపు పిల్లల కలిగిన తల్లులు హాజరైనారు, గృహమునందు ధూమపానం చేయటం వలన, వంట గదిలో ఏర్పడు పొగ కారణంగా, ఇంటి పరిసరాల్లో వ్యర్థములను తగులు పెట్టడం వలన, ఇంటి నందు సరియైన గాలి ప్రసరణ లేకపోవడం వలన, కొన్ని రకాల వ్యాధి కారకాల వలన పిల్లలు న్యూమోనియాతో బాధపడుతున్నారు. అందువల్ల ఇలాంటి వాటికి పిల్లలను జాగ్రత్త పరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి, టి రవికుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సుమాంజలి హెల్త్ సెక్రటరీ శివరూపిణి, చైతన్య ఆశ,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - పొదలకూరు: పొదల కూరు పట్టణంలోని అమరా వతి పాఠశాల లో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆ పాఠశాల కరెస్పాండెంట్ కె.సురేష్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ నేటి పిల్లలే, రేపటి దేశ భవిష్యత్తు అని, పిల్లలు బాగా చదువుకుంటే, అద్భుతాలు సృష్టించగలరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విడవలూరులో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర- విడవలూరు మండల కేంద్రమైన విడవలూరు లోని గ్రంథాలయంలో 58వ బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడవలూరు ఎస్సై నరేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠ్యపుస్తకాలను చదువుకుని పై స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు అదే విధంగా అక్షర స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొని టర్డులు లైబ్రరీలోని పుస్తకాలు వాటి గురించి చల్లగా వివరించారు ఈ సందర్భంగా విద్యార్థి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ నిరూప శేఖర్ బాబు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు నందు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూల మాలవేసి,ఆయన ఆధునిక సాంకేతిక భావాలను,పిల్లల పట్ల ఆయనకు గల ప్రేమను స్మరించుకోవడం జరిగింది. అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా అలరించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని నేడు పిల్లలందరికీ ప్రత్యేకమైన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాం డెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 1వ వార్డు యర్రగుంటపాలెంలో తెలుగుదేశం పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు కుమార్తె తేజస్విని వివాహం సందర్భంగా ఇంటివద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై తేజస్విని ఇంటూరి

పదవ డివిజన్లో కల్వర్టును మంత్రి సహకారంలో పూర్తి చేస్తాం

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ గిరిజనులు నివసించే ప్రాంతాన్ని అధికారులతో కలిసి నగర డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ శుక్రవారం పర్యటించారు. ఈ ప్రాంతంలో దాదాపు 13 కల్వర్టుల అవసరం దృష్ట్యా వీటన్నింటిని కూడా మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరితగతిన ఈ కల్వర్టులన్నీ కూడా పూర్తి చేసి ఎక్కడ కూడా ఈ ప్రాంత గిరిజనులకు ఏ రకమైన ఇబ్బందిలేకుండా చేసేదానికి ప్రయత్నం చేస్తామన్నారు. అదేవిధంగా మంత్రి నారాయణ ఎంతో ముందు చూపుతో వచ్చేది వర్షాకాలం అనే ఆలోచనచేసి రెండు మాసాల ముందే నగరంలోని ప్రతి డ్రైనేజీ కూడా డీసిల్టేషన్ చేయించిఎటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినా కూడా ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఒక్క నెల్లూరు నగర నియోజకవర్గంలోనే 50 కోట్ల రూపాయలతో నగరంలో ఉన్నటువంటి ప్రధాన డ్రైన్లన్నీ కూడా నిర్మించే దానికి టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. త్వరలోనే ఆ పనులన్నీ కూడా ప్రారంభమవుతాయి అన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్ని ఒక రోల్ మోడల్ గా తీర్చి దిద్దడానికి అధికారులతో స్థానిక నాయకులతో సమిష్టిగా అభివృద్ధి చేయడానికి మంత్రి నారాయణ అనేక రకాలుగా ప్రయత్నాలుచేస్తున్నారన్నారుమంత్రి నారాయణఅమరావతి రాజధానిపనులలో బిజీగా ఉన్నప్పటికీ తనకి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన నగర ప్రజలకు తన వంతు సహాయం చేయాలని దృఢ సంకల్పంతో అనేకరకాలుగా పనిచేస్తున్నటువంటి మంత్రినారాయణ కి మీఅందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ క్లస్టర్ తిరుమల నాయుడు, 19వ డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్రావు, 10వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస యాదవ్, బూత్ కన్వీనర్లు, బియల్ఏలు శ్రీమన్నారాయణ, రమేష్, కృష్ణ, సురేష్, రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలం అక్కంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పెంచలయ్య మాట్లాడుతూ బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు విశిష్టతను వివరించి వ్యాసరచన పోటీలు ఆటల పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. అంతక ముందు నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల నిర్మాత కో ఆప్షన్ మెంబర్ నారాపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం పరిధిలో అడవి రాజుపాలెం నందు వున్న ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు .. బాలల దినోత్సవం, భారతదేశం మొదటి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా అక్కడ వున్న స్కూలు విద్యార్థులకు బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అని, అలాగే మైనర్ వివాహాలు వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, కుటుంబాలో అవగాహనా లోపాలు సంభవిస్తాయని, ప్రభుత్వం వారు నిర్దేశించిన కనిష్ట వివాహ వ యస్సు 18 సం. లు అని,బడి ఈడు పిల్లలు బడిలో వుండాలని, బాల కార్మిక చట్టాలు, విద్యాహక్కు చట్టం, అనే అంశాలపై కావలి మండల న్యాయాధికారిక సంస్థ చైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్ మరియు న్యాయవాది ఐ. సాయి ప్రసాద్ మరియు లోక్ అదాలత్ మెంబర్ యం. మాలకొండారెడ్డి,అక్కడ వున్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్కూల్ లో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో వున్న తల్లిదండ్రులు తమ పిల్లలు అందరిని బడికి పంపించాలి అని, విద్య అనేది సమాజం లో గౌరవం అని, పిల్లలు పాఠశాల స్థాయినుంచి క్రమశిక్షణ తో చదువు కొని పైకి రావాలి అని, సాయి ప్రసాద్, మాలకొండారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి. మాధవి, టీచర్స్,శైలజ, సుబ్బలక్ష్మి, రమణయ్య మోహన్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణానికి చెందిన సామంతుల పవన్ కుమార్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం ముసునూరు రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గృహ యజమానులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు కుమారుడు గౌతమ్ వివాహ కార్యక్రమం గురువారం రాత్రి నెల్లూరు లో జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..

ఉగ్ర దాడిని ఖండిస్తూ ఆజాద్ సెంటర్లో నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఢిల్లీలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ స్థానిక ఆజాద్ సెంటర్లో నిరసన తెలియజేసిన ఇన్సాఫ్ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి పెహల్గాం ఘటన మరువక ముందే ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ లో దాదాపు 13 మంది చనిపోయారు ఈ దాడులు చేసేవారు ఏ మతం వారైనా క్షమించరానిది ఉగ్రవాదాన్ని దేశంలోనే లేకుండా చేస్తానని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న ఉగ్రదాడులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. బాధాకరమైన విషయం ఢిల్లీలో ఉగ్రదాడి జరిగిన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భూటాన్ ఉండి సకాలంలో స్పందించకపోవడంఎక్కడో ఒకచోట ఎన్నికల జరిగే సమయంలో ఇలాంటి దాడులు జరుగుతూనే ఉన్నాయి ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు పుల్వామా ఉగ్ర దాడి జరిగినప్పుడు మన దేశ సైనికుల్ని కోల్పోయాం అప్పుడే గనక ఉగ్రవాదుల్ని ఈ దేశంలోనే లేకుండా చర్యలు చేపట్టి ఉంటే ఇవాళ ఢిల్లీలో ఈ దారుణం జరిగి ఉండేది కాదు మరలా ఇలాంటి జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు లతీఫ్ అహ్మద్, షాజహాన్, సర్తాజ్, టిడిపి సీనియర్ నాయకులు మున్నా అహ్మద్ భాషా, ఉమర్,రియాజ్, ఫిరోజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ

మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా. ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణికుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణికుల వాహా నాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హమీని అందించేలా రూపొం దించబడ్డా యన్నారు. టాటా. ఈవీ మెగాచార్జర్ల నెట్వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచు తుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా. ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపిఓలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లను వాటిలో 500 టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్ట్రాన్ భాగస్వా మ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్ళు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా. ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్తో కూడిన టాటా. ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా. ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. విజయవాడ చెన్నై జాతీయ రహదారి (ఎన్ హెచ్16) లో విజయవాడ, గుంటూరు, ఒంగోల్, నెల్లూరు మరియు చెన్నై మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు క్రింది టాటా. ఈవీ మెగా చార్జర్లలో తమ వాహనాలను ఛార్జ్ చేసుకుని విశ్రాంతి తీసుకోవచ్చు అన్నారు. టాటా. ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, కాజా, టాటా. ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, ఒంగోలు, టాటా. ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, నెల్లూరు నందు ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాజధానుల మధ్య 450 కి.మీ. ప్రధాన రూట్లో టాటా. ఈవీమెగా చార్జర్లు సుమారు 100 కి.మీ. అంత రాల్లో ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ప్రతి స్టేషన్లో అది క విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

మధుమేహం నివారణ నియంత్రణ కోసం

కలసి ముందుకు నడుద్దాం : అపోలో హాస్పిటల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రజలలో, వైద్య సిబ్బందిలో, వైద్యులలో మధుమేహంపై అవగాహన పెంపొందించడం అత్యంత ముఖ్యమైనది. ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి,ప్రముఖఎండోక్రైనాలజిస్టులు డాక్టర్ సర్ఫరాజ్, డాక్టర్ యం.వి రామ్మోహన్ లు పాల్గొని మధుమేహంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న జీవనశైలి వ్యాధులలో ఒకటి. అధిక బరువు, వ్యాయామం లేకపోవడం,అనారోగ్యకరమైన ఆహారపుఅలవాట్లు, మానసిక ఒత్తిడి, వంశపారంపర్య ప్రభావం వంటి అంశాలు మధుమేహానికి ప్రధాన కారణాలు. మధుమేహం ఉన్నవారిలో రక్తపోటు, హృద్రోగాలు, కిడ్నీ, కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం అత్యంతఅవసరం. మధుమేహంనివారణ కోసం ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల శారీరక వ్యాయామం చేయాలి. వైద్యులసలహాతో మధుమేహంపై సరైన పరిజ్ఞానం చికిత్స పొందాలి. ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా, ప్రతి వైద్యుడు, నర్సు, మధుమేహ శిక్షణకారుడు, ప్రతి పౌరుడు కలిసి "ఆరోగ్యకరమైన జీవనశైలి %-% మధుమేహం రహిత జీవితం" అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ వారు ప్రపంచ డయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2100/- రూ విలువైన పరీక్షలని కేవలం 699/-రూ మరియు 4500/-రూ విలువైన వైద్య పరీక్షలను కేవలం 1899/- కే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైజ్ఞానిక ఉత్సవ్-2025 కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: బాలల దినోత్సవ సందర్భంగా గౌరవరం ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన వైజ్ఞానిక ఉత్సవ్ 20 25 కార్యక్ర మంలో మాజీ విద్యాశాఖ మంత్రి వైకాపా కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్, ప్రస్తుత ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమం విద్య వైజ్ఞానిక పరిస్థితులను వివరిస్తూ సైన్స్ ఫెయిర్ లో జరిపినటువంటి ఉత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిమూలపు సురేష్, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరియు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఈ సదస్సును గురించి మాట్లాడారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - దగదర్తి : రూరల్ మండలంలోని సర్వాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం జరిగింది. ఆరు, ఏడు తరగతుల విద్యార్థిని విద్యార్థులను జూనియర్స్ విభాగంగాను, ఎనిమిది, తొమ్మిది, పది, తరగతుల విద్యార్థులను సీనియర్స్ విభాగం గాను ఏర్పాటుచేసి మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ ఆటల పోటీలను నిర్వహించారు.